# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం - 21 - ఏప్రిల్ - 2026 : పేజీలు 16


## ఉపాధి హామీ, హార్టికల్చర్‌లో అవినీతి, అక్రమాలు..

**సత్యసాయి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి**



**ధర్మవరం. ఏప్రిల్ 20 మనంన్యూస్ :** ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని ముదిగుబ్బ మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం, హార్టి కల్చర్ పనుల్లో అవినీతి అక్రమాలు జరిగాయాని నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి సోమవారం సత్యసాయిజిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసారు. ధర్మవరం నియోజక వర్గంలోని ముది గుబ్బ మండల పరిధిలో అమలవుతున్న

మిగతా 2లో

## కాదలూరులో రూ. 6 కోట్ల అభివృద్ధి పనులు

**ముగిసిన చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు**



**డి. హీరేహాళ్ ఏప్రిల్ 20 మనం న్యూస్ :** చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లఆయురారోగ్యాలతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసా గాలని ఆకాంక్షిస్తూ, గత పది రోజులుగా రాయదుర్గం నియో జకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేపట్టిన వేడుకలు సోమవారంతో ముగిశాయి. రాయదుర్గం నియోజకవర్గంలోని డి.హీరేహాళ్ మండలం కాద లూరులో ముగింపు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో రూ. 6 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులు ప్రార ంభించారు.ఎమ్మెల్యే కాలవ శ్రీని వాసులు ఆధ్వర్యంలో 'ప్రగతి పండుగ' కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షరీఫ్, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, బండారు శ్రావణి పాల్గొని

మిగతా 2లో



# అమ్మలా కడుపు నింపే అన్న క్యాంటీన్లు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖమంత్రి సవిత
- ఎన్నికల హామీని నెరవేరుస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్ల ఏర్పాటు
- రోజూ 2.72 లక్షల మంది కడుపు నింపు కొంటున్నారు
- పెనుకొండలో సొంత నిధులతో వెయ్యి రోజులు అన్న క్యాంటీన్ నిర్వహించా...
- జగన్ సర్కార్ వేధించినా వెనుకంజ వేయలేదు...
- హేళన చేసిన నోళ్లే మూతపడ్డాయి
- భువనమ్మ స్ఫూర్తితో
- గోరంట్లలోనూ సొంత నిధులతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తా
- పెనుకొండలో ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ప్రారంభం





**పెనుకొండ ఏప్రిల్ 20 మనం న్యూస్ :** పేదలకు అమ్మలా అన్న క్యాంటీన్లు మూడు పూటలా కడుపు నింపుతున్నాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. పేదలు కడుపు నిండా భోజనం చేయాలన్న లక్ష్యంతోనే సీఎం చంద్రబాబునాయుడు అన్న క్యాం టీన్లు ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 2.72 లక్షల మంది పేదలు, కార్మికులు కడుపు నింపుకుంటు న్నారన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... అన్న క్యాంటీన్లు మూసివేసి, పేదల నోటి దగ్గర కూడును దూరం చేశారన్నారు. సీఎం చంద్రబాబు పిలుపు మేరకు పెనుకొండలో వెయ్యి రోజులకు పైగా అన్నక్యాంటీన్‌నుసొంత నిధులతో నిర్వహించానన్నారు. త్వరలో గోరంట్లలోనూ సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. పెనుకొండ పట్టణంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజుతో కలిసి మంత్రి సవిత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహి ంచిన సభలో ఆమె మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు

మిగతా 2లో



## అంబికా ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం

**అనంతలో ఉచిత వినికిడి యంత్రాలు పంపిణీ చేసిన ఎంపీ అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం, ఏప్రిల్ 20 మనంన్యూస్ ప్రతినిధి :** తమ అంబికా ఫౌండేషన్ సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అంబికా ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. నగరంలోని క్రొత్తవూరు వాసవీ కళ్యాణ మండపంలో సోమవారం అంబికా ఫౌండేషన్ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్ర మాన్ని ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి గా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంక టేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. ఓ.ఎన్.జీ.సి సంస్థ సి.ఎస్. ఆర్ నిధుల నుండి సుమారు రూ.30 లక్షల వ్యయంతో భారతీ సామాజిక సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత వినికిడి యంత్రాలను అంబికా ఫౌండేషన్ ఛైర్మన్ అంబికా విక్షిత్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 280 మంది చెవిటి సమస్యలతో బాధపడుతున్న

మిగతా 2లో



## చంద్రన్న స్ఫూర్తితో రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి

- 22నెలల కాలంలో రూ.120కోట్లతో రోడ్లు వేశాం.. ఎమ్మెల్యే పరిటాల సునీత
- రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు
- ఆలయాల్లో పూజలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు
- ఐకేపీ మహిళలకు సెల్ ఫోన్లు పంపిణీ.. జనగణన ధృవీకరించుకున్న ఎమ్మెల్యే



**అనంతపురం. ఏప్రిల్ 20 మనం న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి స్ఫూర్తి తో రాప్తాడు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తం గా సీఎం చంద్రబాబు 76వ జన్మదిన వేడుకల్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఓ వైపు అభివృద్ధి కార్యక్రమాలు, ఇంకోవైపు సేవా కార్యక్ర మాలు, ప్రత్యేక పూజా కార్యక్ర మాలతో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్ని నిర్వహిం చారు. రామగిరి మండలం పోలేపల్లి పంచాయతీ అక్కం పల్లిలో జరిగిన చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాలసునీతపాల్గొన్నారు. ముందుగా గ్రామం లో ప్రసిద్ధి చెందిన చెన్నరాయునిస్వామి దేవ స్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్ర బాబు పేరు మీదుగా గోత్ర నామాలతో అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ.. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత అక్కంపల్లి సమీపం నుంచి చెన్నరాయుని స్వామి దేవస్థానం వరకు కోటి రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన



మిగతా 2లో

# ఉపాధి హామీ, హార్టికల్చర్‌లో అవినీతి, అక్రమాలు..

ఉపాధి హామీ పథకం, హార్టికల్చర్ శాఖలో జరుగుతున్న పనులలో పలు అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో కార్మికులకు సరైన పనులు ఇవ్వకపోవడం,పనులు జరిగినట్లుగా చూపిస్తూ నిధుల దుర్వినియోగం జరిగిందన్నారు. హార్టికల్చర్ పథకాల అమలులో పారదర్శకత లేకుండా పోయిందని,లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ప్రయోజనాలు అందలేదన్నారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేతిరెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు.



# అంబికా ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం

రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అందులో అర్హత కలిగిన 130 మందికి ఆధునిక వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేశారు. మిగిలిన వారందరికి మరో విడతవినికిడియంత్రాలపంపిణీ కార్యక్రమం నిర్వహించి అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న 10 మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేసారు. ఈ వినికిడి యంత్రాల ద్వారా వారికి వినికిడి సామర్థ్యం మెరుగుపడి, వారి దైనందిన జీవితంలో సౌలభ్యం కలగనుంది. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఆయన పని చేస్తున్నారన్నారు.. ప్రత్యేకంగా పేదలు, వృద్ధులు, వికలాంగులు అవసరమైన వారికి ప్రభుత్వ సహాయం అందేలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా అంబికా ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఓఎన్‌జీసీ అధికారి ప్రశాంత్ శుక్లా, ఓఎన్‌జీసీ అధికారి అంకుష్ యాదవ్, జీజీహెచ్ ఆడియాలజిస్ట్ కె.నరేంద్ర, జీజీహెచ్ ఆడియాలజిస్ట్ లు కృష్ణ వేణి, పి.నాగిరెడ్డి, గణేష్ రెడ్డి, వై.సమీరా, డబ్ల్యూడీఏ టీజీ అండ్ ఎస్‌జీ అసిస్టెంట్ డైరెక్టర్,సెక్రటరీనాగభూషణ,కార్యవర్గ సభ్యుడు సత్యరాం,ఓ.ఎన్.జీ.సి కంపెనీ ప్రతినిధులు, ఇ.ఎన్.టి. నిపుణులైన వైద్యులు, సిబ్బంది, సాయినాథ్, అంబికా ఫౌండేషన్ వాలంటీర్లు, నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా ప్రథమురాలిగా నిలిచిన ఎం. భారతికి ఘన సన్మానం

**డి. హీరేహాళ్ ఏప్రిల్ 20 మనం న్యూస్** : హోసగుడ్డం గ్రామానికి చెందిన ఎం. భారతీ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎం.పీ.హెచ్.డబ్ల్యు కోర్సు పరీక్షల్లో 500లో 493 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమురాలిగా నిలిచింది. ఈ సందర్భంగా హోసగుడ్డం యువజన సంఘం ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు రాజు, కేబీ మంజు, గులప్ప, ఎర్రిస్వామి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే హోసగుడ్డం జడ్‌పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొని ఆమెను అభినందించారు.



# అమ్మలా కడుపు నింపే అన్న క్యాంటీన్లు



పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లను సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ప్రస్తుత రాష్ట్ర వ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారన్నారు. వాటి ద్వారా రోజుకు 2.72 లక్షల మంది పేదలు, కార్మికులు మూడు పూటలా భోజనం చేస్తున్నారన్నారు.

హేళన చేసినా చేసిన వారి నోళ్లు మూయించా... పెనుకొండలో తన సొంత నిధులతో వెయ్యి రోజుల నుంచి అన్న క్యాంటీన్ ను నిర్వహిస్తూ వచ్చాని మంత్రి సవిత తెలిపారు. 2014-19 మధ్య సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా పేదల కడుపు నింపాలన్న సదుద్దేశంతో అన్న క్యాంటీన్లు ప్రారంభించారన్నారు. తరవాత వచ్చిన జగన్... వాటిని నిలిపేసి పేదల కడుపు కొట్టారన్నారు. ఆకలితో అల్లాడిపోతున్న పేదలను ఆదుకోవాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లు సొంతంగా ప్రారంభించాలని పార్టీ నాయకులను పిలుపునిచ్చారన్నారు. ఆయన పిలుపు మేరకు పెనుకొండ పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ లో తన సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను ప్రారంభించానన్నారు. ఆనాటి వైసీపీ ప్రభుత్వ పెద్దలు క్యాంటీన్ ను నిర్వహించకుండా అడ్డుకున్నారన్నారు. సొంత స్థలంలోనే అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేసి, పేదలకు కడుపు నింపామన్నారు. ఎన్నాళ్లు అన్న క్యాంటీన్ ను నిర్వహించగలరు అంటూ అప్పట్లో హేళన చేశారన్నారు. పట్టుదలతో, పేదలకు కడుపు నింపాలన్న లక్ష్యంతో ఆనాటి నుంచి వెయ్యి రోజుల పాటు అన్న క్యాంటీన్ నిర్వహిస్తూ వస్తున్నామన్నారు.

పేదల ద్రోహి జగన్...ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అన్న క్యాంటీన్లు మూసివేసి పేదల కడుపు కొట్టారని మంత్రి సవిత మండిపడ్డారు. పేదల ఆకలి బాధలు ఆయనకేమి తెలుసని నిలదీశారు. పేదల ద్రోహి జగన్ అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నక్యాంటీన్లు పునరుద్ధించామన్నారు.

గోరంట్లలో సొంత నిధులతో అన్న క్యాంటీన్ ఏర్పాటు...త్వరలో గోరంట్లలో సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్న క్యాంటీన్లలో ఒక రోజు ఉచిత భోజనం, అల్పహారం కోసం నారా భువనేశ్వరి రూ.76 లక్షలు విరాళం అందజేసినట్లు మంత్రి తెలిపారు. భువనమ్మ స్ఫూర్తితో గోరంట్లలోనూ సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు పెనుకొండలో నిర్వహించిన అన్న క్యాంటీన్ ప్రారం భోత్సవ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి, టీడీపీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యేఎమ్మెస్‌రాజు,అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, ఇతర కూటమి నాయ కులు, కార్యకర్తలుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రన్న స్ఫూర్తితో రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి...

16వందల మీటర్ల సిసి రోడ్డును స్థానిక నాయకులు అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ రోడ్డుపై అందగా ముగ్గులు వేశారు. పెద్ద ఎత్తున వేడుకల్ని నిర్వహించిన గ్రామస్థుల్ని ఎమ్మెల్యే అభినందించారు. చెన్నరాయునిస్వామి దేవస్థానం అభివృద్ధికి 2లక్షల విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఆలయానికి రోడ్డు వేయాలన్న సంకల్పంను స్వామి వారు రాత్రికి రాత్రే కల్పించారన్నారు. తమకు భగవంతుడు ఈ అవకాశాన్ని ఇవ్వడం అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోజున ప్రారంభించడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతోనే రాప్తాడు నియోజకవర్గంలో ఈ22నెలల కాలంలో రూ.120 కోట్లతో బిటి, సీసీ రోడ్ల నిర్మాణం చేశామన్నారు. ఇందులో రామగిరి మండలంలో20కోట్లనిధులతోరోడ్లు వేయడం జరిగిందన్నారు. ఇంకా గ్రామస్థులు కొన్ని పనులు అడిగారని.. వాటిని కూడా త్వరలోనే చేపడుతామన్నారు. ఐకేపీ యానిమేటర్లకు సెల్ ఫోన్లు అందజేసిన ఎమ్మెల్యే సునీత...రామగిరి మండలంలోని ఐకేపీ యానిమేటర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత సెల్ ఫోన్లు అందజేశారు. ముందుగా రామగిరి మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్ లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి 76వ జన్మదినం వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. మహిళలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మహిళలంతా హ్యాపీ బర్త్ డే సీఎం సర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం రామగిరి మండలంలో ఉన్న 32 మంది ఐకెపి యానిమేటర్లకు సెల్ ఫోన్లను అందజేశారు. ప్రభుత్వం 15వేల విలువైన సెల్ ఫోన్లను అందజేస్తోందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సంఘాల పని తీరు పర్యవేక్షించడం, బుక్ కీపింగ్, బ్యాంకు లింకేజీ, రుణాలు ఇప్పించడం, ప్రభుత్వ రాయితీలు, వడ్డీ లేని రుణాలు, కొత్త సంఘాలను ఏర్పాటు చేయడం, మనడబ్బులు మన లెక్కలు అనేయాప్‌కుసంబంధించిన సేవలను నిర్వహిస్తున్న



యానిమేటర్లకు ఈ సెల్ ఫోన్లు ఎంతగానో ఉపయోగ పడనున్నాయన్నారు. విధినిర్వహణలో భాగంగా కొన్ని యాప్స్‌ను ఉపయోగించాల్సి ఉంటుందన్నారు. ఈ పనుల కోసం సెల్ ఫోన్లు వినియోగించు కోవాలన్నారు. స్వయం సహాయ సంఘాల సభ్యులకు ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయాలని ఆమె సూచించారు.

జనగణనప్రక్రియకు ప్రతి ఒక్కరూ సహకరించాలి...ప్రభుత్వం చేపట్టిన జనగణన ప్రక్రియకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. రామగిరి మండల కేంద్రంలో అధికారులతో కలిసి జనగణన వివరాలను ఆమె ధ్రువీకరించుకున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే స్వీయ జనగణన ప్రారంభమైందన్నారు. ఈనెల 30 వరకు ఆన్ లైన్ లో చేసుకునే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత ప్రతి ఇంటి వద్దకుసిబ్బంది వచ్చి జనగణన సర్వే చేస్తారన్నారు. వీరికిప్రతిఒక్కరూసహకరించాలన్నారు. ప్రజలందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోంద్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చేరాలంటే ఖచ్చితమైన జనగణన గణాంకాలు అవసరమని, ఇందుకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

# కాదలూరులో రూ. 6 కోట్ల అభివృద్ధి పనులు



అభివృద్ధి పనులను ప్రారంభించారు. చంద్రబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు రాయదుర్గం విచ్చేసిన ప్రజాప్రతినిధులకు రాయదుర్గం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శాలువా, పుష్పగుచ్ఛాలతో సాదర స్వాగతం పలికారు. అనంతరం రాయదుర్గంలోని జంబుకేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, వేద పండితుల ఆశీర్వాదం మరియు తీర్థప్రసాదాలు స్వీకరించారు. చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో మరో 15 ఏళ్లు ప్రజాసేవలో కొనసాగాలన్న సంకల్పంతో, స్థానిక ఎమ్మెల్యే కాలవ సకుటుంబ సమేతంగా ఒక్కో రోజు ఒక్కో దేవతను ఆవాహన చేసుకుని ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం ఆఖరి రోజున చండీదేవి హోమం నిర్వహించి భక్తులకు అన్నప్రసాదం, వస్త్రదానం చేశారు. ముగింపు వేడుకల సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభిమానుల మధ్య కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పనిచేస్తుందని ప్రభుత్వ సలహాదారు షరీఫ్ పేర్కొన్నారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్, మరోసారి కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడును ఆశీర్వదించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం, మన భవిష్యత్తు బాగుంటాయని, ఆయనకు ప్రజల ఆశీర్వాదాలు మెండుగా ఉండాలని హిందూపురం ఎంపీ పార్థసారథి సూచించారు. చంద్రబాబు సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఎంతో శ్రమిస్తున్నారని, ఆయనకు ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మరో 15 ఏళ్లు ప్రజా సేవలో కొనసాగేలా దేవుడి అనుగ్రహం ఉండాలని సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి ఆకాంక్షించారు. రాయదుర్గం అభివృద్ధిపై ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చూపుతున్న శ్రద్ధ తనకు స్ఫూర్తినిస్తోందని ఆమె తెలిపారు. పది రోజుల పాటు తాను చేపట్టిన అన్ని కార్యక్రమాల్లో అండగా నిలిచినరాయదుర్గం ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు తోటి ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యేకాలవశ్రీనివాసులుపేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ హనుమంత రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లీ రాజు,ఎంపీటీసీలు తలారి గంగాధర్, మొండి మల్లికార్జున, జిల్లా ప్రధానకార్యదర్శిశ్రీధర్‌చౌదరి,మహమ్మద్ గౌస్, అలం నరసానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతు సేవా కేంద్రం ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ

– ఏఓ నాగరాజు



**అగళి,ఏప్రిల్ 20,మనంన్యూస్:** అగళి మండలం,మధుడి గ్రామంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతు సేవా కేంద్రం, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమశీ ను ప్రారంభించినట్లు అగళి మండల వ్యవసాయశాఖ అధికారి నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రీ మాన్ సూన్ డ్రై సోయింగ్‌లో కూడా 30 రకాల విత్తనాలను తొలకరి వర్షాలు వచ్చినపుడే వేయడం జరుగుతుందని, అలా చేయడం ద్వారా తక్కువ వర్షానికి కూడా పంటలు వేసుకోవచ్చని అయన తెలిపారు. అలాగే పెల్లెటైజేషన్ పద్ధతిని ఎక్కువగా వర్షాధార పంటలలో వాడుతారన్నారు. ముఖ్యంగా ప్రధాన పంటలు కంది, గోరుచిక్కుడు, ఆముదం, అనప, సజ్జ. బయోడైవర్సిటీ విత్తనాలు 25 రకాలు మొదలగు పంటలలో వాడుతారన్నారు, ఈ పద్ధతిలో విత్తనానికి మొదటగా బీజామృతంతో విత్తన శుద్ధి చేస్తారు. తర్వాత బంక మట్టితో 3 లేయర్లు వేసుకొని ఘానజీవామృతం పొడి 2 లేయరలుగా వేసుకొని చివరగా బూడిద వేసుకొని విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. ఇలా విత్తం శుద్ధి చేసిన విత్తనాలను పది నుంచి 12 గంటల వరకు నీడలో ఆరబెట్టి విత్తుకోవాలన్నారు. ఇలా విత్తుకోవడం వలన విత్తనం చెడిపోదన్నారు. విత్తనానికి ఎప్పుడైతే సరిపడా వర్షం పడుతుందో



అప్పుడు విత్తనం మొలకెత్తడం జరుగుతుందన్నారు. ఈ ఆరు నెలల వ్యవధి కాలం లోపల ఈ విత్తనానికి ఎటువంటి పురుగులు కానీ తెగులు కానీ ఆశించవు అలాగే విత్తనం కూడా జీవం కోల్పోదన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం నందు ఘన ద్రవ జీవామృతం తయారీ,ఏటియం మోడల్, ఏ గ్రేడ్ మోడల్, సీడ్ బాల్స్ ఏ విధంగా తయారు చేసుకోవాలన్న వాటిపై పూర్తిగా సిబ్బంది ద్వారా చేసి చూపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది , రైతు సేవా కేంద్ర సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయం వద్ద పార్కింగ్ కష్టాలు

- రోడ్డు మొత్తం ఆక్రమిస్తున్న దుకాణదారులు
- భక్తులకు తప్పని ఇబ్బందులు



**లేపాక్షి, ఏప్రిల్ 20 (మనంన్యూస్):** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీ వీరభద్ర స్వామి ఆలయం వద్ద పార్కింగ్ సమస్యలు రోజు రోజుకూ తీవ్రరూపం దాలుస్తున్నాయి. ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిని దుకాణదారులు ఆక్రమించుకోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆలయ పరిసరాల్లో రోడ్డు పక్కన అక్రమంగా దుకాణాలు ఏర్పాటు చేయడం, నిర్మాణాలు చేపట్టడం వల్ల వాహనాల రాకపో కలకుఆటంకంఏర్పడుతోంది. ముఖ్యంగా సెలవులు, పండుగలసమయంలోఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శిస్తుంటారు. అయితే వాహనాలు నిలిపేందుకు సరైన స్థలం లేకపోవడంతో యాత్రికులు ఇబ్బందులు పడు తున్నారు. పార్కింగ్‌సదుపాయం లేకపోవడంతో వాహనాలను రోడ్డుపైనే నిలిపివేయాల్సి వస్తోంది. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తి, అత్యవసర సేవలకు కూడా అంతరాయం కలుగుతోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై లేపాక్షి మండల బీజేపీ నాయకులు పలుమార్లుస్థానిక పంచాయతీకార్యదర్శికిఫిర్యాదుచేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ప్రత్యేక పార్కింగ్ స్థలాల ఏర్పాటు చేయాలి... ఆలయానికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం రోడ్డు ఆక్రమణలను తొలగించి, ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.అలాగే ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలుతీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.



## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడాలని ప్రత్యేక పూజలు

జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ సూచనల మేరకు నిర్వహణ

**అనంతపురం, ఏప్రిల్ 20 మనం న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ఆరోగ్యం కుదుటపడాలని జనసేన నగర్ కార్యదర్శి కె.విశ్వనాథ్ స్వామి ఆధ్వర్యంలో స్థానిక చాముండేశ్వరి దేవాలయంలో అమ్మవారికి జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ సూచనల మేరకు నిర్వహించారు.కొణిదెల పవన్‌కళ్యాణ్ పేరిట అర్చన చేయిం చడంతోపాటు, త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో మరింత విస్తృత స్థాయిలోసేవలు అందించాలని చాముండేశ్వరిని విశ్వనాథ్ ప్రార్థించారు.అమ్మదయఉంటే అన్నీ ఉన్నట్టేనని.. సనాతన ధర్మపరిరక్షణ కోసంతమనాయకుడు పవన్‌కళ్యాణ్ బాటలో జనసైనికులు అందరం పయనిస్తామని విశ్వనాథ్ అన్నారు.



## ప్రజల శ్రేయస్సు కోరే మహా నాయకుడు చంద్రబాబు నాయుడు

- మండల కన్వీనర్ గంతే శ్రీనివాసులు
- పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు అన్నదాన కార్యక్రమం



**ఆత్మకూరు ఏప్రిల్ 20 మనంన్యూస్ :** ప్రజలశ్రేయస్సుభావితరాల భవిష్యత్తును ఆలోచించే మహా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆత్మకూరు మండల టిడిపి కన్వీనర్ శ్రీనివాసులు పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కన్వీనర్ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకల కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు40ఏళ్ల రాజకీయ అనుభవజ్ఞుడు ఆయన అనుభవంతో రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం సుదీర్ఘకాలం కొనసాగడం ఎంతో ఆనందదాయకమన్నారు రాజకీయ రంగంలో ఒడిదుడుకులు ఎదురైనా తనదైన శైలిలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవడం నాలుగు సార్లు ముఖ్యమంత్రి పదవి పొందడం ఎంతో గర్వకారణం అన్నారు అంతే కాకుండా రాష్ట్ర దేశ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రముఖ స్థానాన్ని సంపాదించుకొనిదేశ ప్రముఖ నాయకులతో మన్ననలు పొందిన మహా నాయకుడు అన్నారు ఇలాంటి నాయకుని బాటలో నడుస్తూ ఆయన ఆశయానికి అందరం సమన్వయంతో పాటు పడదామని ఆకాంక్షించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు అధికారప్రతినిధి శశాంక్ చౌదరి ప్రధాన కార్యదర్శి నరసింహచౌదరి క్లస్టర్ ఇంచార్జ్ వెంకటనారాయణ టిడిపి నాయకుల కందుల ఓబుల పతి మంద హక్కులన్నా బాబా అంకె ఆనందు పూల ఓబులపతి మంద ఏకాంత రామదాసు కొత్తపల్లి అనుమప్ప ఉమాపతి మూడిండ్ల అదేప్ప ఎం ఆనందు గాలి నరసింహులు పోతన్న శ్రీరాములు మనోహర్ వడ్డే ఓ సూరన్న సుధాకర్ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ మారెక్క మాజీ సర్పంచ్ పద్మావతి వడ్డే సరళ బూత్ కన్వీనర్లు గ్రామ కమిటీ సభ్యులు ఎంపీటీసీ సభ్యులు మాజీ సర్పంచులు మహిళా కమిటీ సభ్యులు తెలుగు యువత టీఎన్ఎస్ఎఫ్ మండల టిడిపి పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో భాగంగా అన్నదానం

– మడకశిర అన్న క్యాంటిన్‌లో అగళి జడ్పీటీసీ ఉమేష్ ఆచారి



**మడకశిర,ఏప్రిల్ 20,మనంన్యూస్:** సిఎం నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవం సందర్భంగా మడకశిర పట్టణంలోని అన్న క్యాంటిన్ లో సోమవారం తన సొంతం డబ్బులతో ప్రజలకు అన్న దానం చేపట్టి నట్లు అగళి జడ్పీటీసీ ఉమేష్ ఆచారి తెలిపారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు,పార్టీశ్రేణులకు స్వీట్స్ పంచిపెట్టారు.అయనమాట్లాడుతూ నవ్యంధ్రప్రదేశ్‌రాష్ట్రనిర్మాత,బడుగుబలహీనవర్గాలఆశ జ్యోతి,అభివృద్ధి మార్గదర్శకుడు, అందరివాడు సిఎంచంద్రబాబునాయుడు సుఖసంతోషా లతో,ఆయురా రోగ్యాలతో నిండునూరేళ్లు ఆనందంగా వర్ధిల్లాలని అయన శ్రీ వెంకటేశ్వర స్వామి వారినిప్రార్థించికోరుకున్నారు.కార్యక్రమంలో అగళి మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మధుడి తిప్పేస్వామి,క్లస్టర్ కో కన్వీనర్ కసాపురం కమ్మర్ శివన్న, నాయకులు, అభిమానులు, విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.



## నేడు మడకశిర లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం బహిరంగ ప్రజావేదిక

– ఎంపీడీఓ సోనిబాయి ఏపీఓ భార్గవిలు



**మడకశిర,ఏప్రిల్ 20,మనంన్యూస్:** మంగళవారం మడకశిరలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బహిరంగ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు స్థానిక ఎంపీడీఓ సోనిబాయి తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఎంపీడీఓతో పాటు ఉపాధి హామీ పథకం ఏపీఓ భార్గవిలు కలసి విలేకరులతో మాట్లాడుతూ మడకశిర మండలం 18వ విడత సామాజిక తనిఖీ 24.12. 2025నుండి 13.3. 2026 వరకు మండలంలోని గ్రామాలలో జరిగిన సామాజిక తనిఖీల లో భాగంగా ఇదే నెల 21న మంగళ వారం బహిరంగ ప్రజా వేదికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున మండలంలోని శ్రామికులు ,రైతులు ,ప్రజాప్రతినిధులు,సంబంధిత శాఖ అధికారులు,సిబ్బంది తప్పకుండ హాజరు కావాల్సిందిగా ఎంపీడీఓ,ఏపీఓ సోనిబాయి,భార్గవిలు కోరారు.

## నేడు విశ్వబ్రాహ్మణ సంఘం అభినందన సభ



**ఆత్మకూరు ఏప్రిల్ 20 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలో మంగళ వారం అనగా నేడు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంఘ ప్రముఖులకు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగిందని రాప్తాడు నియోజకవర్గం విశ్వబ్రాహ్మణసంఘం సభ్యులు సూర్య నారాయణసోమవారం తెలిపారు అభినందనసభకుఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమంఅభివృద్ధికార్పొరేషన్ చైర్పర్సన్‌డైరెక్టర్లు హాజరు కావడం జరుగుతుంది ముఖ్యఅతిథులుగా వచ్చినవారికి సన్మాన కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు కావున జిల్లా విశ్వబ్రాహ్మణ వారు హాజరుకావాలని కోరారు

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం... ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

- అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడమే చంద్రబాబు లక్ష్యం.. ముంటిమడుగు కేశవరెడ్డి
- అట్టహాసంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుక ■ ఆసుపత్రిలో గర్భవంతులకు బ్రెడ్ పండ్లు పంపిణీ



**గార్లదిన్నె ఏప్రిల్ 20 మనంన్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ జన్మదినం సందర్భంగా, గార్లదిన్నెలో వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు, బాబు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో మండలంలో పండుగ వాతావరణం ఏర్పడింది రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ,ఎడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవ రెడ్డి ,రాష్ట్ర టీడీపీ మాజీ అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు గార్లదిన్నె మండల కేంద్రంలోని శివాలయంలో చంద్రబాబు నాయుడు మరియు వారి కుటుంబ సభ్యుల పేర్ల మీద ప్రతేక పూజలు నిర్వహించారు.అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి టీడీపీ చంద్రబాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆ తర్వాత స్థానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు బ్రెడ్లు, పండ్లు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారుశ్రావణిశ్రీమాట్లాడుతూఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుండి నవ్యాంధ్రప్రదేశ్ వరకు జరిగిన, జరుగుతున్న అభివృద్ధి లో చంద్రబాబు పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. జన్మభూమి స్ఫూర్తితో గ్రామ గ్రామాన సిమెంట్ రోడ్లు వేయించారు. అంతేకాకుండా మహిళలు బహిర్భుమి కి వెళ్లకుండా ఇంటింటికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేయించారు. మహిళలుకు వంటింటి కష్టాలు లేకుండా దీపం పథకం అమలు చేసి, గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. ఉద్యోగాల్లో 33% మహిళలు కు రిజర్వేషన్లు కల్పించారు. హై టెక్ సిటీ ఏర్పాటుతో లక్షల సంఖ్యలో యువత కు ఉపాదిఅవకాశాలు దక్కాయి. ఇలా అనేక సంక్షేమ, అభివృద్ధి పనులు చేసిన, చేపట్టిన అభివృద్ధి ప్రధాత అని చంద్రబాబు నాయుడు ని కొనియాడారు. ఈ సందర్భంగా ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటి మడుగుకేశవరెడ్డిమాట్లాడుతూరాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం, పరిశ్రమలను తీసుకురావడం తద్వారా రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించడం ద్వారా అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న దూరదృష్టి కలిగిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు.ఆసుపత్రిలో పండ్లు పంపిణీ....ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవంతులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు. చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించడంతోపాటు రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలిగేలా ఆయనకు ఆశీర్వచనాలు అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ,గాండ్ల కార్పొరేషన్ మాజీ చైర్మన్ విశాలాక్షి , మండల కన్వీనర్పాండు గేట్కృష్ణారెడ్డి సాగు నీటి సంఘాల చైర్మన్శేఖర్ ,సామలమధు,గుత్తాహరి నియోజక వర్గనాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

- మండల కన్వీనర్ కృష్ణమూర్తి



**అమరాపురం,ఏప్రిల్ 20,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు టిడిపి మండలకన్వీనర్ ఇ.కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి పార్టీశ్రేణులకు,ప్రజలకుస్వీట్స్పంచిపెట్టారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూవిజనరీ లీడర్,బావితరాల భవిష్యత్కుబంగారు బాటలు వేసే నవ్యంధ్రప్రదేశ్ నిర్మాత,రాజకీయ దురందరులు,ఆంధ్రులఆరాధ్య దైవం సిఎం నారా చంద్రబాబునాయుడు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో నిండు నూరేళు వర్ధిల్లాలనిఆభగవంతుడిని ఆయనతో పాటు, టిడిపి శ్రేణులు ప్రార్ధించి కోరుకు న్నారు. ఈకార్యక్రమంలోటిడిపిమాజీమండలకన్వీనర్ఎల్. శివ రుద్రప్ప, టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు పిఎస్ మారుతి ప్రసాద్,మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి,మాజీసర్పంచులు చంద్రశేఖర్ గౌడ్,ప్రకాష్, తమ్మడేపల్లి పంచాయతీ టిడిపి కన్వీనర్ఎల్ఐసినాగరాజు,క్లస్టర్ కోకన్వీనర్ మంజుతారక్, టిడిపి మండలప్రధానకార్యదర్శినాగరా,నాయకులుకార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## హేమావతి పంచాయతీ ప్రత్యేక అధికారిగా తహసీల్దార్ లక్ష్మీనరసింహం



**అమరాపురం,ఏప్రిల్ 20,మనంన్యూస్:** అమరాపురం మండలం ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన హేమావతి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా స్థానిక తహసీల్దార్ లక్ష్మీనరసింహం సోమవారం తన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్బంగా పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి ఈరన్న, సచివాలయ సిబ్బందిలు కలసి ఘన స్వాగతం పలికారు. శాలువా కప్పి పూలమాల వేసి వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా పత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలె త్తకుండా కార్యదర్శి,సచివాలయ సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,అదేవిదంగా వీధి దీపాలు,పరిసర ప్రాంతాలు పరిశుభ్రత క్లీన్ అండ్ గ్రీన్ పనులు ముమ్మరం చేయాలని, గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినను వాటి పరి ష్కరానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన పలు సూచనలు, సలహాలు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్,విఆర్ఓ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధన.. ఉత్తమ ఫలితాలే లక్ష్యం

**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 20 మనంన్యూస్ :** నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధన.. ఉత్తమ ఫలితాలు సాధన కోసం చేస్తామని...ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించాలిని ప్రధానోపాధ్యాయుడు ఉమాపతి, తల్లిదండ్రులకు వివరించారు. సోమవారం ధర్మవరం పట్టణంలోని శాంతినగర్ పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థుల చేతబడి పిలుస్తుంది కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాల గురించి వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధన అందిస్తున్నామనిచెప్పారు. కావున ప్రతివిద్యార్థినిప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని సూచించారు. నాణ్యమైన భోజనముతో పాటు మెరుగైన విద్యా బోధన అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## బళ్లారి వృద్ధాశ్రమంలో ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం వేడుకలు



**బళ్ళారి, ఏప్రిల్, 20, మనం ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్ర బాబు నాయుడు 76వ వార్షిక జన్మదినోత్సవం వేడుకలు బళ్లారి నగరంలోని గాంధీ నగర్ రెండో క్లాస్ వద్ద గల శ్రీ సూర్య వృద్ధాశ్రమంలో, అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ యువ విభాగం కార్యదర్శి వైబి విజయ్ కుమార్ నేతృత్వంలో ఘనంగా జరిగాయి. విజయ్ కుమార్ బర్తడే కేక్ కట్ చేయడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తులో మరిన్ని జన్మదినోత్సవ వేడుకలను జరుపుకోవాలని అన్నారు. భగవంతుడు నారా చంద్రబాబు నాయుడుకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలన్నారు. ఈ సందర్భంగా శ్రీ సూర్య వృద్ధాశ్రమంలో ఉన్న వయోవృద్ధులకు స్వీట్లు, భోజనం పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీ సూర్య వృద్ధాశ్రమం ట్రస్ట్ డైరెక్టర్ శివకుమార్, ఇతరులు లోకేష్ అత్తర్ చిట్టి శారద తిరుమల తో పాటు పలువురు నారా చంద్రబాబు నాయుడు అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామనేపల్లిలో వడదెబ్బపై అవగాహన సదస్సు

**బెలువప్ప ఏప్రిల్ 20 మనంన్యూస్ :** శ్రీరాంగాపురం ప్రాథమిక వెద్యాధికారి ఋసికేష్ ఆదేశాల మేరకు రమనేపల్లి గ్రామంలో వడ దెబ్బ పై అవగాహన సదస్సు నిర్వహించారు. వడ దెబ్బ తగిలితే నివారణ చర్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించటం జరిగింది వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల లోపు పనులు ముగించుకొని ఇంటివద్ద చల్లని ప్రదేశం లో రెస్ట్ తీసుకోవాలని అలాగే తలకు రుమాలు టోపీ గొడుగు మరియు వదులుగా ఉన్నటువంటి నూలు దుస్తులు వంటివి వాడటం అలవాటు చేసుకోవాలని చూచించటం అలాగే ఓఆర్ఎస్ ద్రావణం కొబ్బరి నీళ్లు మజ్జిగ వంటివి పుచ్చకాయ తాటిముంజలు వంటివి శరీర వేడి ని తగ్గించు నని చూచించటం 60 సంవత్సరాలు పైబడిన వృద్దులు గర్భవతులు బాలింతలు చిన్న పిల్లలు ఎండలోతిరగడం మానుకొని వడదెబ్బ తగలకుండా రక్షణ పొందాలని ఎంబిహెచ్ ఓ జఫర్ ఎంపిహెచ్ఎస్ నరమ్మా ఎంఎల్ హెచ్ పి మేరి అవగానా కల్పించారు ఈకార్యక్రమంలో,ఉపాధ్యాయబృందం, ఆరోగ్య కార్యకర్త రామాంజనేయులుసచివాలయ ఏఎన్ఎం శారదా ఆశ కార్యకర్త జయమ్మ పాల్గొన్నారు



# బళ్ళారి రాఘవ... బాట ఆదర్శనీయం

విశ్రాంత ఉపన్యాచకుడు బసవరాజ్

**బళ్లారి, ఏప్రిల్ 20, మనం ప్రతినిధి :** నాటక రంగాన్ని దేశ విదేశాలకు చాటి చెప్పిన నాట్య కళా ప్రపూర్ణ బళ్ళారి రాఘవ నడిచిన బాట మనకందరికీ ఆదర్శనీయమని, విశ్రాంత ఉపన్యాసకులు, రాఘవ కళామందిరం సభ్యుడు అయిన ఎం బసవరాజ్ పేర్కొన్నారు. నగరంలోని రాఘవ కళామందిరంలో రాఘవ మెమోరియల్ అసోసియేషన్ నేతృత్వంలో నిర్వహించిన బళ్ళారి రాఘవ 80వ వర్ధంతిని పురస్కరించుకొని



నిర్వహించిన కార్యక్రమంలో రాఘవ చిత్రపటానికి పుష్పాలను వేసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. బళ్ళారి రాఘవ మూల వృత్తి న్యాయవాది అయినా కూడా రంగస్థలం నటన పై అత్యంత ఆసక్తిని పెంచుకొని ఉత్తమ కళాకారుడిగా పంచ భాష కళాకారుడిగా మెప్పు పొందారన్నారు. కన్నడ తెలుగు తమిళ్ హిందీ మరియు ఇంగ్లీష్ భాష నాటకాలలో అద్భుతంగా ప్రదర్శించి మన్ననలు పొందిన ఘనత బళ్ళారి రాఘవకే చెందుతుందన్నారు. దేశ విదేశాలలో అనేక నాటక ప్రదర్శనలను నిర్వహించి ప్రజల మెప్పు పొందారన్నారు. రాఘవ నాటకాలు ఉన్న వీక్షించిన మహాత్మా గాంధీ సరోజినీ నాయుడు రవీంద్రనాథ్ ఠాగూర్ నాట్య కళా ప్రపూర్ణ బళ్ళారి



రాఘవనుఅభినందించినవిషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో బళ్లారి రాఘవ మెమోరియల్ అసోసియేషన్ గౌరవా ధ్యక్షుడు కొనుగోలు చెన్నప్ప, కే కోటేశ్వరరావు, ఉపాధ్య క్షుడు హెచ్ విష్ణువర్ధన్ రెడ్డి, బాణాపుర రమేష్ గౌడ, చల్లా అమరేంద్రనాథ్ చౌదరి, జి ఆర్ వెంకటేశులుకేపంపనుగౌడబియ్యం బసవరాజ్ సురేంద్ర బాబు పి శ్రీనివాసులు కృష్ణ శేషారెడ్డి రమణప్ప భజేస్త్రీలతోపాటుపలువురుకళాకారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మరియమ్మనహల్లి, బియ్యం ప్రభు దర్శకత్వంలో రైతుల ధ్వని అన్న కన్నడ నాటక ప్రదర్శన ప్రేక్షకుల మెప్పు పొందింది.

# వడ్డెర సంఘం కార్యాలయంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**అనంతపురం, ఏప్రిల్ 20 మనం న్యూస్ :** తెలుగుదేశంపార్టీజాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మ దిన వేడుకలను స్థానిక వడ్డెర సంఘం జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టిఎన్‌టి యుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశు లు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దేవళ్ళ మురళి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడిగా



రాష్ట్రాన్నిఅభివృద్ధిపథంలోనడిపిస్తున్నారని తెలి పారు. అమరావతిని శాశ్వత రాజధానిగా చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుదే అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ద్వారా రైతులకు నీటి వనరులు అందించడమే ధ్యేయంగా, హంద్రీ-నీవా వంటి ప్రాజెక్టులతో వేల ఎకరాలకు సాగునీరు అంది స్తున్న ఘనత చంద్రబాబుకే దక్కిందని కొనియా డారు.సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా అమలు చేస్తూ సుపరిపాలన అందిస్తున్న నాయ కుడు అని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం ద్వారా భారీ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చి నవ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతున్న చంద్రబాబు నాయుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలిగి శతమానం భవతి అని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీట్ల రవి, చిన్న సుబ్బరాయుడు, వెంకట రాముడు, ఆదినారాయణ, బ్రహ్మయ్య, లక్ష్మన్న, రవి, నరేష్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# బాధిత మహిళకు నిత్యావసరాలు అందజేత



**అనంతపురం, ఏప్రిల్ 20, మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో అక్షయ తృతీయను పురస్కరించుకొని డయాలసిస్ తో బాధపడుతున్న మహిళకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందిం చారు. వైశాఖ మాసంలో ఏ చిన్న సహాయం చేసిన ఎంతో మంచిది, అంతున అక్షయ తృతీయ రోజు దానం చేసిన అద్భుతమైన ఫలితం ఉంటుంది. బుక్కరాయసముద్రం మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన శివలక్ష్మి ఆమె భర్త ఓబులేసు ఇద్దరూ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిం చేవారు. 2 సంవత్సరాలుగా మూత్రపిండాల సమ స్యతో శివలక్ష్మి ఇబ్బంది పడుతోంది. అనంతపురం ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 8 నెలలుగా చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసు కున్న నిర్మలమురళి గారు వారికి సహాయం చేయా లని భావించారు. ట్రస్ట్ సభ్యులు ఒకరి సహ కారంతో ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమంలో శివలక్ష్మి ఆమె భర్త ఓబులేష్ కు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. కూలీ పనులుచేసుకొనిజీవనంసాగించే వారి కుటుంబం లో ఇలాంటి సమస్యలు రావడం చాలా బాధాకం మన్నారు. ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చిన ధైర్యంగా ఉండాలన్నారు. దేవుడి ఆశీస్సులు ఈ కుటుంబంపై ఉండేలావారికి మనోధైర్యం ప్రసాది ంచాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న విష యాన్నిప్రతిఒక్కరూగుర్తించుకోవాలని, ఆరోగ్యంపై తగినజాగ్రత్తలుతీసుకోవాలనిసూచించారు. వీలున్న ప్రతి ఒక్కరూ అవసరంలోనూ ఆపదలోన ఉన్న పేదలకు సహాయం చేయాలని కోరారు. కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తరతరాలు గుర్తించుకునే గొప్ప నేత చంద్రబాబు... చల్లా నాగరాజ

**గార్లదిన్నె ఏప్రిల్ 20 మనంన్యూస్ :** తరతరాల గుర్తించుకునే గొప్ప నేత చంద్రబాబు అని చల్లా నాగరాజ. సీఎం చంద్రబాబు 76వ జన్మదిన వేడుకల్ని గార్లదిన్నెలో మర్తాడు మాజీ ఉపసర్పంచ్ చల్లా నాగరాజు చీనే కూలీల తో జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మర్తాడు మాజీ ఉపసర్పంచ్ చల్లా నాగరాజు మాట్లాడుతూ..ఎన్టీఆర్ తెలుగుజాతికి ప్రపంచ ఖ్యాతి తీసుకువస్తే, చంద్రబాబునాయుడు తెలుగువారి ప్రతిభను ప్రపంచ నలుమూలలకు పరిచయం చేసారు. ప్రపంచ పటంలో తెలుగు నేలకు ఒక గుర్తింపునిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా



సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు చేతులా ప్రజలకు అందించారు. విద్యుత్, ఆర్థిక సంస్కరణలతో దేశానికే దిశానిర్దేశం చేసారు. చంద్రబాబు పాలన అంటే పరిశ్రమలు పరుగెత్తుకుంటూ వస్తాయి. బాబుతోనే జాబుఅన్నది యువత నమ్మకం. సంపద సృష్టి అన్న దాన్ని పాలనలో ప్రవేశపెట్టిన మేధావి చంద్రబాబునాయుడు.తెలుగుదేశంపార్టీ అధినేత గాదేశ రాజకీయాల్లో చంద్రబాబు నాయుడు పోషించిన పాత్ర దేశ చరిత్రలో ముఖ్య అధ్యాయం అని చెప్పవచ్చు. రెండు కేంద్ర ప్రభుత్వాల ఏర్పా టులో, ముగ్గురు ప్రధానుల ఎంపికలో, ఇద్దరు రాష్ట్రపతుల ఎంపికలో చంద్రబాబు పాత్ర అత్యంత కీలకంగా నిలిచింది. అధికారంలో ఉన్నా, ప్రతి పక్షంలో ఉన్నా ప్రజానాయకులలో 'ది బాస్' అంటే చంద్రబాబునాయుడే...రాజకీయాల్లో అనుభవం, పరిపాలనలో దూరదృష్టి, అభివృద్ధిపై కట్టుబాటు ఇవన్నీ కలిపి నారా చంద్రబాబు నాయుడు ని ప్రత్యేకనాయకుడిగానిలబెట్టాయి.బాబు సారథ్యంలో రాష్ట్రం మరింత బలమైన ఆర్థిక పారిశ్రామిక శక్తిగా తయారు కాబోతుందని మర్తాడు మాజీ ఉప సర్పంచ్ చల్లా నాగరాజ అన్నారు. ఈ కార్యక్రమం లో బత్తాయి రైతు కార్మికులు పాల్గొన్నారు .

# భావితరాల బంగారు భవిష్యత్తు కోసం పాటుపడే నాయకుడు



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 20 మనంన్యూస్ :** ఉమ్మడి రాష్ట్రంలో భావితరాల బంగారు భవిష్యత్తు కోసం గంటల తరబడి పనిచేస్తూ... తెలుగు రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తునిస్తున్న నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కాటమయ్య, క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, సంధా రాఘవ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అయ్యప్ప, మీడియా అధికార ప్రతినిధి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ధర్మవరం పట్టణంలో విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన కార్యక్రమాన్ని ఆ పార్టీ శ్రేణులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక దేవాలయాల్లో పూజలు చేసి కేక్ కట్ చేసి అనం తరం అన్నదాన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్

### విజన్‌రీ లీడర్ చంద్రబాబు నాయుడుకు..76వ జన్మదిన శుభాకాంక్షలు

రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన నేతల్లో ముందువరుసలో నిలిచే పేరు చంద్రబాబు నాయుడు. 1950ఏప్రిల్ 20న చిత్తూరు జిల్లాలోని నారావారిపల్లెలో జన్మించిన ఆయన, సాధారణ రైతుకుటుంబం నుంచి దేశ రాజకీయాల్లో ప్రముఖ స్థానానికి ఎదిగారన్నారు.రాజకీయ ప్రస్థానం చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితాన్ని కాంగ్రెస్ లో ప్రారంభించారు. అనంతరం ఆయన తెలుగుదేశంలో చేరి, ఆ పార్టీని శక్తివంతమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దారు. ఎన్టీ రామారావు అల్లుడిగా మాత్రమే కాకుండా, తన స్వంత ప్రతిభతో నాయకుడిగా ఎదిగినట్లు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ...హైదరాబాదును ఐటీ హబ్‌గా మార్చడంలో





ఆయన కీలక పాత్ర పోషించారు. హైదరాబాద్ ను "సైబరాబాద్"గా అభివృద్ధి చేయడంలో తీసు కున్న చర్యలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందా యన్నారు.. మౌలిక సదుపాయాలు, ఈ-గవర్నెన్స్, పెట్టుబడుల ఆకర్షణ వంటి అంశాల్లో ఆయన చూపిన దృష్టి ప్రత్యేకమన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ పునర్నిర్మాణం రాష్ట్ర విభజన అనంతరం, కొత్త ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పరిశ్రమల ప్రోత్సాహం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి టెక్నాలజీ వినియోగం,దీర్ఘకాలిక ప్రణాళికలు, ప్రజల అవసరాలపై దృష్టి, పెట్టుబడులకు అను కూల వాతావరణం ముందంజ,కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవళ్ల మురళికి సత్కారం



**అనంతపురం, ఏప్రిల్ 20 మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేయడమే కాకుండా వడ్డెర్ల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న దేవళ్ల మురళికి టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పదవి లభించడం హర్షించదగ్గ విషయమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం దేవళ్ల మురళికి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మారుతి గౌడ్. మార్కెట్ మహేష్, జేఎం బాషా, బంగి నాగ, లింగారెడ్డి, శ్రీనివాస్ చౌదరి, ఉమామహేశ్వర్, ఫక్రుద్దీన్, విజయశ్రీ, జానకి, హసీనా బేగం, మణెమ్మ, రాములమ్మ, గౌసియా, అంజలి, రంగా, సురేంద్ర బాబు, డైమండ్ రఫీ, డాక్టర్ వెంకటేష్, చిర్రాళ్ళ రామాంజనేయులు, సిరివాటి వన్నూర్, అడ్వకేట్ నాగప్ప, కరివేపాకుల గౌస్, విజయ్ బాబు, శేఖర్ నాయుడు, సున్నం శ్రీనివాసులు, రవిచౌదరి, నబి రసూల్, వడ్డే మురళి, మం జునాథ్, జనార్దన్ రెడ్డి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 20 మనంన్యూస్ :** మండల పరిధిలోని నాగు లూరు గ్రామం వద్ద గల రూపా రాజా పిసిఎన్ఆర్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ గ్రాజియేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరములు విద్యార్థులు చేసిన ప్రయాణాన్ని కు గుర్తుగా, ఆనందంగా, ఉత్సాహభరితంగా, జ్ఞాపకాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్రతిభగర పరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. తదుపరి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ముగ్ధుల్ని చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రూప రాజా కృష్ణ, జగదీష్, కర్రీస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సేవలకు గుర్తింపు

### - బీఆర్ అంబేద్కర్ సాంస్కృతిక సామాజిక సేవా అవార్డు అందుకున్న మనవల ఆంజనేయులు

**అనంతపురం, ఏప్రిల్ 20 మనం న్యూస్ :** విజయవాడలోని కళాక్షేత్రం లో తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నవ భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో జాతీయ కవి సమ్మేళనం, కూచిపూడి, భరత నాట్యం, క్లాసికల్, సినీ గేయాల విభావరి నిర్వహించారు. అలాగే సాంస్కృతిక సామాజిక సేవా అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ ప్రదానోత్సవంలో అనంతపురం జిల్లా పామిడి మండలానికి చెందిన సామాజిక ఉద్యమ నేత, అఖిల భారత బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మనవల ఆంజనేయులు అవార్డు అందుకు న్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ నిర్వాహకులు యువీ రత్నం, ఉషోదయ ఫౌండేషన్ ఉషారాణిలు ఈ అవార్డు అందించారు. ఈ సందర్భంగా మనవల ఆంజనేయులు మాట్లా డుతూ ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. తోటి వారికి సేవచేయడంగొప్పవరమన్నారు. ఆ సేవలోనే తనకు ఎంతో ఆనందం ఉందని తెలిపారు. ముమ్ముందు మరింత సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.



# మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్ గృహప్రవేశంలో

### కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి మాజీ ఎమ్మెల్యేలు



**మడకశిర,ఏప్రిల్ 20,మనంన్యూస్:** గుడిబండ సింగల్ విండో మాజీ అధ్యక్షుడు మోపురుగుండు గ్రామానికి చెందిన చంద్రశేఖర్ తన స్వగ్రామంలో నూతనంగానిర్మించిన నూతనగృహప్రవేశంకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు వైటి ప్రభాకర్ రెడ్డి,డాక్టర్ తిప్పేస్వామి,కరికెర సుధాకర్,మద్దనకుంట ఈరన్నలు హాజర య్యారు.ఈ సందర్బంగా వారు గృహప్రవేశం ప్రత్యేక పూజలో పాల్గొని మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం స్వీకరించారు.చంద్రశేఖర్ కుటుంబసభ్యులకు వారు శుభాకాంక్షలు తెలియజేసారు.తమఆహ్వానం మన్నించి గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న వారికి శాలువా కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,వైసిపి,టిడిపి నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.





# సీనియర్ జర్నలిస్టు గాజుల రఘునాథ్ కు వినికిడి యంత్రం వితరణ

### ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు

**అనంతపురం ఏప్రిల్ 20 మనంన్యూస్ప్రతినిధి :** తీవ్రమైన అనారోగ్యంతో బాధ పడుతున్న సీనియర్ జర్నలిస్ట్ గాజుల రఘునాథ్ కు అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ తన అంబికా ఫౌండేషన్ ట్రస్టు ద్వారా సోమవారం వినికిడి యంత్రాన్ని ఉచితంగా అందించారు. అంబిక ఫౌండేషన్ ట్రస్టు ద్వారా నిర్వహించిన ఉచిత వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ కుమారుడు విక్కీలు పాల్గొని వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేశారు. సీనియర్ జర్నలిస్ట్ లు ఏమినేని రవిచంద్ర, సంధనం రవికుమార్, ప్రజాశక్తి రవిచంద్ర, యన్. యమ్.బాషా, రఘునాథ్ భార్య విజయశ్రీల సమక్షంలో వినికిడి యంత్రాన్ని ఉచితంగా అందించారు.సీనియర్ జర్నలిస్ట్ రఘునాథ్ కుటుంబానికి సహకారం అందించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలియజేసారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అనూహ్య స్పందన

### – పిర్యాదుదారులతో కిటకిటలాడిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం



**మడకశిర,ఏప్రిల్ 20,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అనూహ్య స్పందన లభించిందని ఎమ్మెల్యే,టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు తెలిపారు. 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ద్వారా నియోజకవర్గ ప్రజలతో నేరుగా అయన మమేకమై వారి వినతులను స్వీకరించారు.ప్రతి అర్జీపై తక్షణమే స్పందించి, ఎలాంటి అధికారిక జాప్యం లేకుండా నిర్ణీత వ్యవధిలోగా సమస్యలను పరిష్కరించాలనిఅయన అధికారులకు కఠిన ఆదేశాలు జారీచేశారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే సుపరిపాలనకుఅసలైన గీటురాయన్నారు. పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమేకూటమిప్రభుత్వంయొక్క లక్ష్యమన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు మరొక్కసారి రిపీట్ కాకుండా సంబంధిత శాఖ అధికారులుచర్యలు తీసుకోవాల్సిందిగా అయనపలుసూచనలు,సలహాలునిచ్చారు.ఈ కార్యక్రమానికినియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి అధికసంఖ్యలోప్రజలుపాల్గొనడంతో ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంఅర్జీదారులతో కిటకిటలాడింది.



# బత్తలపల్లిలో చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇంకా పదిహేనుళ్లు బాబు ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెదేపా శ్రేణులు



**బత్తలపల్లి, ఏప్రిల్ 20 మనంన్యూస్ :** తెదేపా జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదినాన్ని బత్తలపల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో మండల కార్యకర్తలు మరియు నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు అనంతరం బత్తలపల్లి మండలానికి ప్రతీక అయిన ఆర్డీటి హాస్పిటల్ లో రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేసి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. తెలుగుదేశంపార్టీ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్తున్న నారా చంద్రబాబునాయుడు గారు మరో పదిహేనుళ్లు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండాలని ఆ దేవుని ప్రార్థించామని ఈ రాష్ట్రానికి దిక్సూచి చంద్రబాబు నాయుడు గారేనని,బాబు వందేళ్లు ఆయురారోగ్యాలతోఉండాలనితెదేపా శ్రేణులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, గోనుగుంట్ల అమర్నాథ్ చౌదరి, ముళ్లగూరు వెంకటేష్,ప్రధాన కార్యదర్శి కప్పల రామ్మోహన్, బత్తల మనోజ్, శ్రీరాములు, నగేలి లక్ష్మీనారాయణ, ఐటీడీపి దేరంగుల హరి, రాఘవ, ఉమ్మాల చంద్రశేఖర్, సదాశివ, గడిపుటి గౌతమ్, వడ్డే బొజ్జప్ప, మాతంగి హరి, చల్లా నాయుడు, లోకనాథ్, ముళ్ళగురి చిరు, రామాపురం కేశవ, సాకే శ్రీనివాస్, మరినేని కిరణ్, మూళ్ళగురు గోపాల్,జాస్తి నాగేంద్ర, మాజీ సర్పంచ్ ముసలప్ప, కొండన్న, రమణప్ప, నారా గంగాధర,దామోదర్, దిలీప్, తిరుపతి నాయుడు, చౌదరి, అప్పారాచెర్వు సూరి, మూళ్ళగురు సూరి, అవినేని సూరి, వెంకటరాముడు, కుంటాల రాము, అనంతయ్య, వెంకటేష్, వన్నూరుప్ప, సాకే కృష్ణయ్య, కుంటాల బాల, యర్రప్ప, దురగమప్ప, బాలకృష్ణ, కప్పల రాయుడు, అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ బాలుడి హత్య కేసు 48 గంటలలో ఛేదింపు...నిందితుడు అరెస్ట్

**అనంతపురం ఏప్రిల్ 20 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని పాములాయి సమీపంలో రెండ్రోజుల క్రితం జరిగిన బాలుడి హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు చాకలి రామ మోహన్ (27)ను సోమవారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.అనంతపురం రూరల్ సి.ఐ ఎన్ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం...ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో పాములాయి సమీపంలోని సిమెంట్ పెల్లల ఫ్యాక్టరీ వద్ద స్థానిక రజక కాలనీకి చెందిన కళ్యాణ్ సాత్విక్ అనే బాలుడు హత్యకు గురయ్యాడు.ముద్దాయి రామమోహన్ తన భార్య



తో బాలుడు సన్నిహితంగా ఉన్నాడనే అనుమానంతో అతనిపై కక్ష పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో... పథకం ప్రకారం బాలుడిని జనసంచారం తక్కువగా ఉన్నప్రదేశానికితీసుకెళ్లి, అక్కడ లభ్యమైనసిమెంట్పెల్లలతో తలపై విచక్షణా రహితంగా దాడి చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఘటనపై బాలుడి తండ్రి చాకలి సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.తాజాగా అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అనంతపురం రూరల్ సి.ఐ ఎన్. శేఖర్ నేతృత్వంలో పోలీసులు రాప్తాడు మండల పరిధిలోని కదిరిఅనంతపురం రోడ్‌లో ఆర్డిటిస్టేడియంసమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని న్యాయస్థానంలోహాజరుపరచగాన్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు.ఈ కేసునుఛేదించడంలో కీలక పాత్ర పోషించినసి.ఐ.ఎన్. శేఖర్, ఎస్.ఐ. కె. రాంబాబు, డబ్ల్యూ. ఎస్.ఐచైతన్య స్వరూపిణి, పీసీలు తిమ్మప్ప, జయరాం నాయక్, కె. రాజు లను అనంతపురం రూరల్ డి.ఎస్.పి శ్రీనివాసులు అభినందించారు.

# ముఖ్యమంత్రి క్షేమం కోసం చండీ హోమం

### భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ దంపతులు



**రాయదుర్గం ఏప్రిల్ 20 మనం న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సోమవారం చండీదేవి హోమం నిర్వహించారు.స్థానిక జంబుకేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అత్యంత భక్తి శ్రద్ధలతో చండీదేవి హోమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల మధ్య శాస్త్రోక్తంగా ఈ హోమం జరిగింది. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ముఖ్యమంత్రి సంకల్పించిన ప్రతి అభివృద్ధి పని విజయవంతం కావాలని ఆ దేవి మాతను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాలవ శ్రీనివాసులు కుటుంబ సభ్యులతో పాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హోమం అనంతరం పండితులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజన్ వల్లనే రాష్ట్రం మళ్ళీ పురోభివృద్ధి పథంలో పయనిస్తోందని, ఆయన ఆరోగ్యం రాష్ట్ర ప్రజలందరికీ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఆయన జన్మదిన సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని జంబుకేశ్వర స్వామి ఆలయంలో పది రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో దేవికి ప్రత్యేక హోమాలు, పూర్ణాహుతి నిర్వహించామన్నారు. ముఖ్యంగా వేద పండితులు, ప్రజలు, మహిళలు, కుటుంబ సభ్యుల సంపూర్ణ సహకారంతో ఈ పది రోజుల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయగలిగామన్నారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించే శక్తిని ఆ భగవంతుడు ముఖ్యమంత్రికి ప్రసాదించాలని చండీ మాతను వేడుకున్నట్లు తెలిపారు. చంద్రబాబు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉంటూ, రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలపాలని ఆకాంక్షించారు.

## బెంగళూరు టిడిపి ఫోరమ్ ఆధ్వర్యంలో ఘనంగా సిబిఎన్ జన్మదిన వేడుకలు



**మడకశిర,ఏప్రిల్ 20,మనంన్యూస్:** బెంగళూరు తెలుగుదేశం పార్టీ ఫోరమ్ ఆధ్వర్యంలో టిడిపి రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్ అధ్యక్షతన సోమవారం బెంగళూరులో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి పెట్టారు.ఈ సందర్భంగా కెఎన్ పల్లి సురేష్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు సేవలను కొనియాడారు.టిడిపి యూత్స్ కెఎన్ పల్లి శ్రీధర్,పురం భాస్కర్,వినోద్,శ్రీనివాస్,తదితరులు,జనసేన,బిజెపి యూత్స్ పాల్గొన్నారు.

## మాల్యవంతంలో బాబు జన్మదిన వేడుకలు



**బత్తలపల్లి, ఏప్రిల్ 20 మనంన్యూస్:** మండలం పరిధిలోని మాల్యవంతం గ్రామంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం గ్రామానికి చెందిన ఉపాధికూలీలు మహిళలు భారీఎత్తునపాల్గొని కేక్ కట్ చేసి సంబరాలుజరుపుకున్నారు. అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, గోనుగుంట్ల పరేష్,కుంటాలరాము,లక్ష్మీనారాయణ ఉపాధి కూలీలు అందరూ పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 20 మనంన్యూస్** : జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా కుదుటపడి ప్రజాసేవలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని కొత్తపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రజల కోసం ఎప్పుడూ అహర్నిశలు కష్టపడే నాయకుడని, ఆయన త్వరగా కోలుకుని, తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని భగవంతుడిని ప్రార్థించామని తెలిపారు. అలాగే పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరూ ధైర్యంగా ఉండాలని, ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం నారా చంద్రబాబు నాయుడుతోనే నవ్యంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం

▪ పండుగా వాతా వరణంలో సిబిఎన్ జన్మదిన వేడుకలు ▪ ఎమ్మెల్యే టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎం ఎస్ రాజు



**మడకశిర,ఏప్రిల్ 20,మనంన్యూస్:** నవ్యంధ్రప్రదేశ్ అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం విజనరీ సిఎం నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే,టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు తెలిపారు.మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిడిపి ఆధ్వర్యంలో సోమవారం సిబిఎన్ 76వ జన్మదినత్సవం వేడుకలను తెలుగు తమ్ముళ్లు పండుగా వాతా వరణలో జరుపుకున్నారు.ఎమ్మెల్యే రాజుతో పాటు,రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీ నారాయణ,తదితరులతో కలసి కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు,ప్రజలకు స్వీట్స్ పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలోనే ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఏకైక నాయకుడు చంద్రబాబు మాత్రమే నన్నారు.సిబిఎన్ పేరు వినగానే దూరదృష్టి,అభివృద్ధి, సాంకేతికత,అనే మూడు అంశాలు గుర్తుకొస్తాయన్నారు.విద్యార్థి దశలోనే రాజకీయాలపై ఆసక్తి పెంచుకుని,ప్రజా సేవా మార్గాన్ని ఎంచుకుని తన జీవితాన్ని దార పోసు న్నారన్నారని సిబిఎన్ సేవలను అయన కొనియాడారు.సుఖ సంతోషలతో, ఆయురా రోగ్యాలతో నిండు నూరేళ్లు ఆనందంగా వర్ధిల్లాలని వారు దేవుడిని ప్రార్థించి కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, టిడిపి మండల కన్వీనర్లు కల్లుమర్రి నాగరాజు, ఇ.కృష్ణ మూర్తి,జికె ఈరన్న,మధుడి తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు దాస రెడ్డి,ఎన్.గణేష్,కుమార్ స్వామి,నరేష్ కన్న,మద్దన్న కుంటప్ప, పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## మంచినీటితో కాకుండా మజ్జిగతో దాహం తీర్చారు

దాతలు గడ్డం కుల్లాయప్ప బ్రదర్స్...

**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 20, మనంన్యూస్:** భగభగమండే ఎండలు... తడి ఆరుతున్న గొంతులతో... ప్రజలు దప్పిక తీర్చుకోవడానికి చల్లని తాగునీటి కోసం పరితపిస్తున్నారు. ఈ నేపథ్యంలో వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చిన పల్లె ప్రజల తో పాటు పట్టణ ప్రజలకు చల్లటి తాగు నీటితో కాకుండా... మజ్జిగతో దాహం తీర్చడానికి వైఎస్సార్ పార్టీ నాయకుడు గడ్డం కుల్లాయప్ప బ్రదర్స్ శ్రీకారం చుట్టారు. సోమవారం ధర్మవరం మార్కెట్ లో అక్షయ తృతీయ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దాత గడ్డం కుల్లయప్ప, గడ్డం కుమార్ నేతృత్వంలో మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి పల్లె ప్రజలు వారపు సంతకు అధిక సంఖ్యలో విచ్చేస్తున్నారు. వీరితోపాటు పట్టణ ప్రజలు కూడా వారపు సంతకు వస్తున్న వారికి దప్పిక తీర్చాలని లక్ష్యంతో మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు దాతలు



వివరిం చారు. బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినదాతలనువైయస్సార్కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటిరెడ్డి బాలిరెడ్డి, బడన్నపల్లి కేశవరెడ్డి, జిలాన్ భాష, శివ, సల్లప్ప, రమేష్, పెద్దిరెడ్డి శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ చౌదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు లాంటి విజనరీ నాయకుడు మరొక్కరు లేరు...

▪ ఆటు పోట్లు ఎలా ఎదుర్కోవాలో ఆయన్ని చూసే నేర్చుకోవాలి ▪ అన్న క్యాంటీన్లకు విరాళం ఇవ్వడంపై భువనేశ్వరమ్మకు శ్రీరామ్ కృతజ్ఞతలు

**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 20 మనం న్యూస్ :** దేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ గల నాయకుడు మరొక్కరు లేరని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో సీఎం చంద్రబాబు 76వ జన్మదిన వేడుకల్ని ఆయన ఘనంగా జరుపుకున్నారు. తన కుటుంబసభ్యుల మధ్య కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాష్ట్రానికి దిక్సూచిగా ఉన్న అధినాయకునికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. చంద్రబాబు లాంటి దార్శనికుని నాయకత్వంలో తన తండ్రి పరిటాల రవి, తల్లి పరిటాల సునీతతో పాటు తనకు కూడా పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఆయన్ని తాము నిత్యం చూస్తున్నా.. ప్రతి రోజు ఏదో ఒక



కొత్త అంశం రాజకీయంగా, అభివృద్ధి పరంగా తెలుసుకుంటుంటామన్నారు. ఒక్కోసారి ఆయన ఆలోచనలు ఎవరికీ అందవని.. అందుకే అంత సుదీర్ఘకాలంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. 76ఏళ్ల వయసులో కూడా తమ లాంటి యువకులు పోటీ పడలేని స్థాయిలో ఆయన దైనందిన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఓపిక, క్రమశిక్షణ, తెలివితేటలు, సమయస్ఫూర్తి వంటివి ఆయన్ని చూసి నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా అనేక ఆటుపోట్లు వ్యక్తిగతంగా, రాజకీయంగా ఎదురైనా తట్టుకునే నిలబడే ధైర్యం ఆయన సొంతమన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని శ్రీరామ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి నారా భువనేశ్వరమ్మ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్న క్యాంటీన్లకు రూ.76లక్షలు విరాళం ఇవ్వడం.. ఆమె మంచి మనసుకు నిదర్శనమన్నారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజల తరుపున ఆమెకు శ్రీరామ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

క్యాంటీన్‌లో శుచి శుభ్రత ఖచ్చితంగా ఉండాలన్న ఎమ్మెల్యే



**అనంతపురం, ఏప్రిల్ 20 మనం న్యూస్ ప్రతినిధి :** ఆకలి విలువ తెలిసిన వారు ఎవరూ అన్న క్యాంటీన్లను మూసివేయరని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లకు విరాళాలు అందించిన నేపథ్యంలో సోమవారం అనంతపురం నగరంలో అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి పరిశీలించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఆయన నగరంలోని రైల్వే స్టేషన్ కు సమీపంలోని క్యాంటీన్ కు వెళ్లారు. అక్కడ కూలీలు, ఆటో కార్మికులు, విద్యార్థులు, సామాన్య ప్రజలకు భోజనం వడ్డించారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. భోజనం రుచి చూడటంతో పాటు క్యాంటీన్‌లో పరిశుభ్రతను కూడా పరిశీలించారు. భోజనం చేసిన వారిని అడిగి రుచి ఇతర వివరాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఆకలి సమయంలో వచ్చి ఇక్కడ భోజనం చేస్తున్న వారు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుని ఒక దేవుడిలా చూస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్లతో తమకు మూడు పూటలా ఆహారం దొరుకుతోందని కార్మికులు చెబుతున్నారన్నారు. గతంలో భోజనానికి బయట చాలా ఖర్చు అయ్యేదని చంద్రబాబు నాయుడు దేవుడిలా మాకు భోజనంఅందేలాచేశారనిప్రజలే చెబుతున్నారన్నారు.ముఖ్యమంత్రిచంద్రబాబుకు ఇలాంటి ప్రజల అండదండలు ఎప్పటికీ ఉంటాయన్నారు. ముఖ్యమంత్రిచంద్రబాబుసతీమణినారాభువనేశ్వరి ఎంతో గొప్ప హృదయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నఅన్న క్యాంటీన్లకురూ.76లక్షలువిరాళంఅందించార న్నారు. అనంతపురంఅర్బన్‌నియోజకవర్గ ప్రజల తరు పున సీఎంచంద్రబాబు దంపతులకు ఎమ్మెల్యే దగ్గు పాటి ప్రసాద్‌ప్రత్యేకంగాకృతజ్ఞతలు తెలియజేశారు..



# ఎవరూ ఆకలితో ఉండకూడదన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం

- ఖర్చుకు వెనుకాడకుండా అన్న క్యాంటీన్లు పునఃప్రారంభించారు
- రాప్తాడులో అన్న క్యాంటీన్‌ని పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- మంచి మనసుకు ప్రతిరూపం నారా భువనేశ్వరమ్మ. ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం ఏప్రిల్ 20 మనం న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో పేదలు, కార్మికులు ఆకలితో ఉండకూడదన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి లక్ష్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఖర్చుకు వెనుకాడకుండా అన్న క్యాంటీన్లను సోమవారం ఆమె పునఃప్రారంభించారు. రాప్తాడులో నూతనంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్ ఆమె పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం సందర్భంగా రాష్ట్రంలోని 269క్యాంటీన్లలో మూడు పూటల భోజనం అందించే విధంగా నారా భువనేశ్వరమ్మ రూ.76లక్షలు అందజేసిన నేపథ్యంలో ఆమె అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. అక్కడ భోజనం అందిస్తున్న తీరు, రుచి, శుభ్రత వంటి వాటిని చూశారు. అక్కడ భోజనం చేస్తున్న వారికి స్వయంగా భోజనం వడ్డించారు. ఆమె కూడా వారితో కలిసి భోజనం చేశారు. ఇక్కడికి ప్రతి రోజు ఎంతో మంది ఆకలితో వస్తుంటారని.. వారితో మర్యాదగా వ్యవహరిస్తూ భోజనం అందించాలన్నారు. రుచి, శుభ్రత కచ్చితంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా.. ఇంకా చాలా మంది పేదరికంతో ఉంటా రన్నారు. కూలీ పనుల కోసం, చదువుల కోసం లేదా ఇతర పనుల నిమిత్తం మండల కేంద్రాలకు వస్తుంటారన్నారు. వారు కొన్నిసార్లు ఆకలితోనే తిరిగి ఇళ్లకు చేరే పరిస్థితి ఉంటుందన్నారు. ఇలాంటి వారికి తక్కువ ఖర్చుతో భోజనం అందించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పట్లో అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి అలాంటి వాటినికూడామూసివేయించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వచ్చాక అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. చాలా మంది పుట్టినరోజులు, ఇతర శుభకార్యాలకు డబ్బు





వృథా చేస్తుంటారని.. అలాకాకుండా అన్న క్యాంటీన్లకు సాయం అందిస్తే.. ఎంతో మందికి అన్నం పెట్టినవారవుతారన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి నారా భువనేశ్వరమ్మ రూ.76 లక్షలు అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. పేదలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా ఆదుకోవడంలో భువనేశ్వరమ్మ ముందుంటారన్నారు. ఆమె మంచి మనుసుకు దేవుని ఆశీస్సులు ఆ దంపతులపై ఎప్పటికీ ఉంటాయని ఎమ్మెల్యే సునీత అన్నారు...

# ఘనంగా రొళ్లలో సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**రొళ్ల,ఏప్రిల్ 20,మనంన్యూస్:** మండల కేంద్రమైన రొళ్ల సింగల్ విండో కార్యాలయం ఆవరణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవ వేడుకలను సోమవారం టిడిపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి నాయకులు ఒకరికి ఒకరు కేక్ తినిపించారు. అదేవిదంగా పార్టీ శ్రేణులకు,ప్రజలకు స్వీట్స్ పంచిపెట్టారు.ఈ సందర్భంగా పాండు, గురుమూర్తిలు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు బాబు సేవలను వారు కొనియాడారు.సిబిఎన్ వారు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు ఆనందంగా వర్ధిల్లాలని టిడిపి శ్రేణులు దేవుడిని ప్రార్థించి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప,మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి,సింగల్ విండో అధ్యక్షుడు దాసరెడ్డి,టిడిపి మండల కన్వీనర్ జికె ఈరన్న ,ఏపీఐఐసి రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ,క్లస్టర్ కో కన్వీనర్ గుడ్డుగురుకి మారుతి తదితరులు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు ఘన స్వాగతం



**అనంతపురం, ఏప్రిల్ 20 మనం న్యూస్ ప్రతినిధి :** రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం రాత్రి నగరంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహనికి విచ్చేసారు. మడకశిర ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్.ఎస్.రాజు, అనంతపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కేశవ నాయుడు, డి.ఎస్.పి శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత శాఖ అధికారి కుష్బూ కొఠారి,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముదలు పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ గురుకుల పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్ జయలక్ష్మి అనంతపురం తాసిల్దార్ రాజా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ యువతేజ , ఏ ఎస్ డబ్ల్యూలు రాము నాయక్ రామ్మోహన్ శ్రీనివాసులు , వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె. ఎస్. జవహర్ జిల్లా పర్యటన వివరాలు.మంగళవారం ఉదయం “10 గం“నుండి 1 గంట వరకు జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్‌లో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తారు.మధ్యాహ్నం 2 గంటల నుండి 3-30 గంటల వరకు జిల్లా అధికారులు తాసిల్దారులు ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. అనంతరంఎస్సీ,ఎస్టీఅట్రాసిటీ తదితర అంశాలపై పోలీసు శాఖ అధికారులతో సాయంత్రం 5 గంటల వరకు సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం కళ్యాణ్ దుర్గం ఎర్రంపల్లికి బయలుదేరి సీనియర్ నాయకులు దివంగత హనుమంత రాయచౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎర్రంపల్లి నుండి రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లనున్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుక



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 20 మనం న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని యర్రగుంట కాలనీకి చెందిన తెలుగుదేశం నాయకుడు టైలర్ గోపాల్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు





**పెద్దవడుగూరు ఏప్రిల్ 20 మనంన్యూస్ :** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన సందర్భంగా పెద్దవడుగూరు మండల కేంద్రము నందు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కేకు కటింగుచేశారు.ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు.తెలుగుదేశం నాయకులు కార్యకర్తల సమక్షంలో గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురా రోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ఆయన సహాయం ఎంతైనా అవసరమని మండల నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పి.కేశవరెడ్డి , మండల కన్వీనర్ పి.నాగేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ఎన్.చిరంజీవులు, మాజీ మండల కన్వీనర్ కే.వెంకట్రామిరెడ్డి, గంగరాజు, పి హరినాథ్ రెడ్డి, నార్త్ కెనాల్ రవి శేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, బి.రంగప్ప మాజీ సర్పంచ్ నారాయణస్వామి, భాష, మల్లికార్జున మంగళ బాలరాజు, కూన కృష్ణారెడ్డి, జిరాక్స్ రాజు, నెట్టికల్లు, పెద్దన్న, యూత్ ప్రెసిడెంట్ పి.శివ, లక్ష్మీనారాయణ, లలితమ్మ, రామచంద్ర రెడ్డి, నారాయణరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, గిరిప్రసాద్, అసేన్ భాష, ముత్యాల రెడ్డి పాల్గొనడం జరిగింది.



# మడకశిర విద్యుత్ శాఖ ఇంచార్జీ డిఇఇగా నాగన్న



**మడకశిర,ఏప్రిల్ 20,మనంన్యూస్:** మడకశిర విద్యుత్ శాఖ ఇంచార్జీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(డిఇఇ)గా నాగన్న సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఈయన ప్రస్తుతం హిందూపురం టౌన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తుండగా ఆయనకుమడకశిర నియోజకవర్గం డిఇఇగాఅదనపు బాధ్యతలను అప్పగించారు. మడకశిర ప్రస్తుతం డిఇఇగా ఉన్న రఘును ఇటీవలేసస్పెన్షన్‌గురైన విషయం తెల్సిందే.ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఉన్నంతధికారులు హిందూపురం పట్టణ డిఇఇగా ఉన్న నాగన్నకు మడకశిర అదనపు బాధ్యతలను అప్పగించిన విషయం తెల్సిందే.

# జేఈఈ మెయిన్స్‌లో ఎస్.ఆర్ విద్యార్థుల ప్రతిభ

**అనంతపురం ఏప్రిల్ 20 మనంన్యూస్ :** జేఈఈ మెయిన్స్‌లో అనంతపురంఎస్.ఆర్విద్యాసంస్థల నుంచి ముగ్గురువిద్యార్థులు ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు ఏజీఎం సి.జగన్మోహన్ రెడ్డి తెలిపారు. జీ వైష్ణవి (395),శివమణినాయుడు (1059),ఎం.తన్విక(1240) ఆల్‌ఇండియా ర్యాంకులు సాధించినట్లుఏజీఎం సి.జగన్మోహన్ రెడ్డిచెప్పారు.ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్ ఏ.వరద రెడ్డి, డైరెక్టర్స్ ఎ. మధుకర్ రెడ్డి, ఏ. సంతోష్ రెడ్డి, జోనల్ ఇంచార్జ్ ఎం. శివకుమార్, కే.రాధాకృష్ణ, ఏజీఎం సీ.జగన్మోహన్ రెడ్డి,ప్రిన్సిపాల్ కే.జగదీష్‌బాబు,ప్రిన్సిపాల్ ఎం.గంగాభవాని అభినందించారు.







